# హానికమైన నేమి?




-ఎ. వి. సత్యప్రసాద్

అపకారం చేసినా చెయ్యక పోయినా, కొందరిని చూస్తే కొంతమందికి ఎందుచేతో పడదు. ముఖం చూస్తేనే చాలు. . . ఏదో బద్ధశత్రువుల్లా ఒకరిమీద ఒకరికి ఏవగింపూ, అసహ్యమూ కలుగుతూ ఉంటాయి. ఒకానొక ఆఫీసులో హెడ్‌గుమాస్తా భుజంగరావూ, గుమాస్తా కృష్ణమూర్తీ ఇటువంటి సాపేక్ష విద్వేషం కలవాళ్ళు. నిజానికి కృష్ణమూర్తి భుజంగరావుని ద్వేషిస్తున్నాడనేకంటె, భుజంగరావే కృష్ణమూర్తిని ద్వేషిస్తున్నాడనడం సబబు. కృష్ణమూర్తిమీద అధికారం చెలాయించడం, తప్పులెన్నడం, చివాట్లు పెట్టటం భుజంగరావుకి సరదా. కృష్ణమూర్తి మనస్సులోనే భుజంగరావుని నిరసిస్తాడు. ఉద్యోగాలు తిన్నగా ఉన్నంతసేపు ఎవరు ఎవరిని ద్వేషించినా లెక్కచెయ్యనవసరం లేదు. కాని, కృష్ణమూర్తి దురదృష్టంకొద్దీ భుజంగరావులో పేరుకున్న ఈ ద్వేషం, అతని జీవితంలో పాడు చోట్ల కాటేసింది.

ఆఫీసులో రూల్సు, డిసిప్లిను ఉండటం చాలా అవసరమే. కాని,

చాలామంది ఆఫీసరు ఉద్యోగి మంచితనం మీద, నిజాయితీమీద నమ్మకం ఉంచుకుని, రూల్సుకి కొంచెం అటూ ఇటూ ఉంటారు. ఎటొచ్చీ ఆఫీసరుకీ, ఉద్యోగికీ మధ్య హోల్‌సేల్ వర్తకుడిలా భుజంగరావులాంటి హెడ్‌గుమాస్తా లున్నారంటే, కృష్ణమూర్తి లాంటి ఉద్యోగులు ఆఫీసరు దయకు ఎన్నడూ పాత్రులు కాలేరు. కృష్ణమూర్తికి అదే జరిగింది.

కృష్ణమూర్తి దురదృష్టవశాత్తూ ఉన్న సెలవు సంతటినీ వాడేశాడు. అతను తన పెళ్ళికి కొంత సెలవు, తిరపతియాత్రకి కొంత సెలవు, తల్లికి అనారోగ్యంగా ఉంటే అప్పుడో కొంత సెలవు వాడేశాడు. దానితో ఆ ఏడాదికి అతనికి వచ్చే సెలవంతా అయిపోయింది. ఇప్పుడు తన చెల్లెలిపెళ్ళి నిశ్చయమైందనీ, ఓ పదిహేను రోజులైనా సెలవుపెట్టి రావాలనీ తండ్రి ఉత్తరం రాశాడు. తండ్రిది వార్ధక్యదశ. ఒక్కగానొక్క చెల్లెలి పెళ్ళి. . . తనుతప్ప తండ్రికి సహాయం చెయ్యడానికి ఎవ్వరూ లేరు. కృష్ణమూర్తి ఈ హెడ్‌గుమాస్తా గారి ప్రమేయం లేకుండా, ఆఫీసరుగారిని బ్రతిమాలుకుని, పదిహేను రోజులు సెలవుమీద వెళ్ళాడు. అప్పటినుండి అతని కష్టాలు ప్రారంభమయ్యాయి. తనని నిర్లక్ష్యం చేసి, నేరుగా ఆఫీసరు గారిని కలుసుకుని, సెలవు లేకపోయినా, బ్రతిమాలి మంజూరు చేయించుకోడంతో భుజంగరావు ద్వేషం తారస్థాయి అందుకుంది. ఎంతో అవమానం చేసినట్టు బాధపడి పోయాడు. 'నన్ను బ్రతిమాలుకుని ఉంటే, ఆఫీసరుతో చెప్పి సెలవు ఇప్పిద్దును కదా?' అని తోటి ఉద్యోగుల దగ్గిర వాపోయాడు. సెలవు లేనిదే సెలవు గ్రాంట్ చేసినందుకు, ఆఫీసరుగారికి తెలియకుండా ఆఫీసరుగారిని దుయ్యబట్టాడు. కృష్ణమూర్తిమీద ఏవేవో చెప్పి, అందరి దగ్గిర విమర్శించడం మొదలుపెట్టాడు. కృష్ణమూర్తిమీద ఎప్పుడు పగ తీర్చుకుందామా అని కసిగా ఉన్నాడు. అతని కసికి మరింత దోహదం చేస్తున్నట్టు కృష్ణమూర్తి మరో పదిహేను రోజులు, రెండు దఫాలుగా సెలవు పొడిగించాడు. చెల్లెలిపెళ్ళి అయిపోయిన తరవాత చాలా వ్యవహారాలు పూర్తికానందువల్ల, తుఫాను బీభత్సంతో రాకపోకలు లేనందువల్ల రాలేకపోతున్నానని ఆఫీసుకి రాసుకున్నాడు.

ఆ ఉత్తరం భుజంగరావు చేతిలో పడింది. తగిన అవకాశం దొరికినందుకు సంబరపడిపోయాడు. కృష్ణమూర్తి దౌర్భాగ్యంకొద్దీ అతను బ్రతిమాలుకున్న ఆఫీసరుగారు మారిపోయి, మరో ఆఫీసరుగారు వచ్చారు. ఆఫీసు వాతావరణం అంతా కొత్తగా ఉండటం వల్ల, ఏ అనుమానం వచ్చినా, భుజంగరావుని అడిగి తెలుసుకుంటున్నారు. భుజంగరావు ఏది చెబితే అదే వింటున్నారు ఆయన. భుజంగరావు ఆ ఉత్తరంమీద మరో తెల్ల కాగితాన్ని గుండుసూదికి గుచ్చి, "ఇతనికి సెలవు లేనందువల్ల, మొత్తం సెలవు అంతా జీతం నష్టంమీద మంజూరు చెయ్యవలసిం"దని ఓ చిన్న రిమార్కు రాసి, ఆఫీసరుగారి దగ్గిరకి పంపించాడు.

ఆ రిమార్కు చూసి, భుజంగరావుని లోపలికి పిలిగారు. భుజంగరావు లోపలికి వెళ్ళాడు.

"అసలు లీవు లేనిదే ఇతని కెలా గ్రాంట్ చేశారు?" అని అడిగారు.

"అతను జబర్దస్తీగా వెళ్ళిపోయి, తరవాత సెలవుచీటీ పంపించాడండీ! పాత ఆఫీసరుగారు మంచిగా ఉండటం వల్ల వీళ్ళందరు ఇలా పెచ్చుపెరిగిపోతున్నారండి" అన్నాడు.

"అదేమిటి? ఆఫీసరు మంచిగా ఉంటే మాత్రం రూల్సు తెలియవా?"

"ఇక్కడ రూల్సు పాటించేవాళ్ళెవరండి? ఎవళ్ళ ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వెళ్ళిపోవడమే! ముఖ్యంగా కృష్ణమూర్తి ఈ సెక్షన్‌లో చాలా దారుణంగా ఉంటాడండి. అసలు పని చెయ్యడు. స్వంతవ్యవహారాలు పెట్టుకుని, తిరుగుతూ ఉంటాడండి. అదేమని అడిగితే మా మీద ఎదురు తిరుగుతాడు. అతనిది మంచి నడవడిక కాదండి" అని, అనవసరమైనా, కృష్ణమూర్తిమీద ఓ దురభిప్రాయాన్ని సృష్టించాడు ఆఫీసరు గారికి.

ఆఫీసరుగారు వినీవిననట్టు భుజంగరావు రాసిన రిమార్కు అడుగున 'యస్' అని రాసి, కాగితాల్ని ట్రేలో పడేశారు.

భుజంగరావు ఆఫీసరుగారి మౌనాన్ని చూసి, ఇక ఏమీ మాటాడలేక కాస్సేపు అవకాశం కోసం నుంచుని, ఇక లాభం లేదనుకుని ఇవతలికి వచ్చేశాడు.

ఇక భుజంగరావు ఆనందానికి హద్దుల్లేవు. కృష్ణమూర్తికి ఒక నెల జీతం నష్టం అని అందరిదగ్గిర చాటింపు వేశాడు. డిసిప్లిన్ లేకుండా ఇష్టం వచ్చినట్టు సెలవులు వాడేసే కృష్ణమూర్తిలాంటి వాళ్ళకి అదే తగిన శాస్తి అనీ, ఆ శాస్తికి తనే కారకుడననీ ఆనందంగా చెప్పుకున్నాడు. తనకూ కొన్ని పవర్సు ఉన్నాయని మురిసిపోయాడు.

ఇవేమీ తెలీని కృష్ణమూర్తి ఆ ఊరు తిరిగి వచ్చాడు. ఆఫీసులో వాతావరణం కొంచెం చిత్రంగా కనిపించింది. అందరూ కృష్ణమూర్తి వైపు చిత్రంగా చూస్తున్నారు. గుసగుసలాడుకుంటున్నారు. కృష్ణమూర్తి అందర్నీ నవ్వుతూ పలకరించాడు. భుజంగరావుకికూడా విష్ చేశాడు.

"ఏమయ్యా! మీ ఊరు వెళ్ళిన తరవాత నీ ఉద్యోగమే గుర్తుకు రాలేదేమిటి? అసలు ఉద్యోగం తిన్నగా చేద్దామని ఉందా నీకు? ఆఫీసరుగారు నువ్వు వాడుకున్న సెలవు జీతం నష్టం మీద గ్రాంట్ చెయ్యమన్నారు. ఇదిగో మెమో" అంటూ అప్పటికే అతను సిద్ధంచేసిపెట్టిన మెమో అందించాడు భుజంగరావు.

ఆ మెమో చూసి కృష్ణమూర్తి నిర్ఘాంతపోయాడు. ఒక నెల జీతం పూర్తిగా నష్టం! నోట మాట రాలేదు. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

ఇప్పటికే అతను ఆర్థికంగా చాలా పతనమైపోయాడు. అసలే ఖర్చుమనిషి. దానికితోడు తల్లి ఆరోగ్యం గురించి, ఊళ్ళు తిరగడంవల్ల, చెల్లెలి పెళ్ళి మొదలైన వాటివల్ల చాలా అప్పుల్లో మునిగిపోయాడు. ఇప్పుడు అనుకోకుండా ఇదొకటి. వచ్చే జీతం డబ్బులు తప్ప అతనికి మరే ఇతర ఆధారమూ లేదు. తండ్రికూడా పెళ్ళి చేసి వేలకు వేలు అప్పులో ఉన్నాడు. ఇప్పుడీ నెల జీతం రాకపోతే తన గతేం కాను? ఎనభై రూపాయల ఇంటి అద్దె ఎలా ఇచ్చుకోగలడు? పాలవాళ్ళకీ చాకలాళ్ళకీ బాకీలు ఎలా పెట్టగలడు? కిరాణాపద్దు ఏ నెల కా నెల చెల్లించకపోతే సరుకు ఇయ్యడే! ఇవన్నీ ఇప్పుడు బకాయి పెడితే వచ్చే నెలకి రెట్టింపు అయి కూర్చుంటాయి. ఇదంతా తలుచుకునేసరికి గుండె బేజారయిపోయింది! మరో పదిహేను రోజులు పొడిగించినందుకు తనను తానే తిట్టుకున్నాడు. ఈ విషమపరిస్థితికి ఆందోళనపడి, ఆ మెమో పట్టుకుని ఆఫీసరుగారి దగ్గిరకి పరిగెట్టుకుని వెళ్ళాడు.

ఆ రూమ్‌లో మరో ఆఫీసరుగారు ఉండటం చూసి గతుక్కుమన్నాడు. చేతులు కట్టుకుని గది తలుపుల దగ్గిర నుంచున్నాడు. ఆఫీసరుగారు తలెత్తి ప్రశ్నార్థకంగా చూశారు.


"నన్ను. . . కృష్ణమూర్తి అంటారండి!". . . అన్నాడు వినయం ఉట్టిపడేలా.

"ఓ...కృష్ణమూర్తి అంటే నువ్వేనా! "వాటీజ్ ది మేటర్ విత్ యు?" అని అడిగారు.

మౌనంగా చేతిలో ఉన్న మెమో చూపించాడు. ఆఫీసరుగారు ఓ క్షణం సేపు దాన్ని చూసి, "రూల్సుని అతిక్రమించి నేను ఏ పనీ చెయ్యలేను. సారీ!" అన్నారు.

"అదికాదు, సార్. . . మీరు కొంచెం సానుభూతితోనే చెప్పేది. . ."

"నో. . . నో. . . నో. . . ప్రతి వాళ్ళకు ఏవో ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి. నువ్వు సెలవు లేకుండా వెళ్ళావు. సెలవు లేకుండా ఆఫీసు మానేసినవాళ్ళకు ఏం చెయ్యాలో రూల్సు ఉండనే ఉన్నాయి. యు హావ్ టు సఫర్. . . ఇక నీ దగ్గిర్నుంచి ఏదీ వినే స్థితిలో లేను" అంటూ తల వంచేసుకుని తన పనిలో లీనమైపోయారు.



కృష్ణమూర్తి కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఇంటి ఓనరూ, కిరాణా దుకాణం వాడూ, పాలవాడూ, చాకలీ కళ్ల ముందు మెదిలారు. చెల్లెలికి బహూమతికి కొన్న స్టీలుసామాను షాపువాడూ, బట్టల దుకాణం ఆసామీ చుట్టూ చేరి తిడుతున్న ట్టనిపించింది. ఈ నెల జీతంలో వాళ్ళకు ఇచ్చేస్తానని చెప్పాడు. ఏదోవిధంగా ఆఫీసరుగారిని బ్రతిమాలక పోతే గత్యంతరం లేదనుకున్నాడు.

"సార్!"... అన్నాడు దుఃఖాన్ని మింగుకుని నెమ్మదిగా.

ఆఫీసరుగారు తలఎత్తి చూశారు.

"నే నిప్పటికే చాలా అప్పులో ఉన్నానండి! ఓ నెల జీతం రాకపోతే రెట్టింపు అయిపోయి, చాలా ఇబ్బందులు పడవలిసి వస్తుందండి. మీ రేదో విధంగా దయ చూపించకపోతే..."

"మిస్టర్ కృష్ణమూర్తీ! నేను చూపించగలిగే దయ ఏమీ లేదు. అంత ఇబ్బందులు పడవలిసి వస్తుందనే భయమే ఉంటే ముందే ఎందుకు జాగ్రత్తపడలేదు? ఐ కాంట్ డు ఎనీథింగ్ ఫర్ యు..." అని ప్యూన్‌ని పిలిచారు.

కృష్ణమూర్తి గది ఇవతలికి వచ్చాడు.

గది ఇవతల భుజంగరావుతోబాటు మరో నలుగురు చెవులు రిక్కించి, చాలా ఆసక్తిగా ఈ సంభాషణ విన్నారు.

"మన పరువు తీసేశాడు, బ్రదర్! ఆఫ్టరాల్... వెధవ జీతం కోసం ఆఫీసర్ని బ్రతిమాలడమా!"

"మన వాడికి ఈ కాళ్లట్టుకోడం బిజినెస్ బాగా అలవాటయిందే!"

"ఎంత ఇన్‌ఫ్లుయెన్స్ ఉంటే మాత్రం ఇష్టం వచ్చినట్టు సెలవు వాడేసేయడమే?"

"ఈ జ్ఞానం ముందే ఉంటే ఇంత దాకా వచ్చేదా?"

"పోనిద్దూ... వాడు చేసుకున్న ఖర్మ! పాపం... ఓవరుటైమైనా లేదు."

"అన్నట్టు... ఓవరుటైముంటే జ్ఞాపకం వచ్చింది. ఈ నెల నా ప్కోరు యూ భై!"

"ఓస్ అంతేనా... క్రిందటినెల వాది తప్పుకొంటం..."

కృష్ణమూర్తి వినీ విననట్టు వాళ్ల ముందునుంచి వెళ్లిపోయాడు. తన సీట్లో నిశ్శబ్దంగా కూర్చుని, తన కోసం కాచుకుని కూర్చున్న ఫైళ్లన్ని టినీ తిరగేశాడు. అయినా మనసు మనసులో లేదు. కర్తవ్యం స్ఫురించటం లేదు. ఆలోచనలు ఒక్కుమ్మడిగా చుట్టుముట్టుతున్నాయి. ఆలోచించగా, ఆలోచించగా, అతనికి మెరుపులాంటి ఒక ఉపాయం తట్టింది.

* * *

సాయంత్రం అయిదు గంటలకు ఆఫీసు వదలగానే కృష్ణమూర్తి ఆదరా బాదరా సైకిల్ తొక్కుకుంటూ మొజాంజాహి మార్కెట్టు వైపు వెళ్ళడం వారం రోజులనించి గమనిస్తున్నాడు భుజంగరావు. ఓ రోజు అతని వెనకాల, కృష్ణమూర్తి పసిగట్టకుండా అనుసరించాడు రిక్షాలో.

కృష్ణమూర్తి అక్కడ ఓ పెద్ద ప్రెస్‌లో దూరాడు. ప్రెస్ ప్రొప్రయిటర్‌కి నమస్కారం చేసి, అతని ఎదురుగా ఉన్న టేబిల్‌వైపు నడిచాడు. అక్కడ కుర్చీలో కూర్చున్నాడు. ప్రెస్ తాలూకు బంట్రోతు ఆ రోజు అచ్చయిన కాగితాలన్నీ కుప్పగా అతని టేబిల్‌మీద పెట్టాడు. కృష్ణమూర్తి ఆ కాగితాల్లో తల దూర్చాడు.

దూరాన్నించి చూస్తున్న భుజంగరావుకి కృష్ణమూర్తి అక్కడ ఎందుకున్నాడో అర్థం కాలేదు. ఆ ప్రెస్‌వైపు నడిచాడు. ప్రొప్రయిటర్ సాదరంగా ఆహ్వానించి తన ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చోబెట్టాడు. కృష్ణమూర్తి భుజంగరావుని చూసి క్షణం సేపు చకితుడయ్యాడు. మనస్సు లోపల ఏదో కీడు శంకించింది.

భుజంగరావు ప్రొప్రయిటర్‌తో "సార్! కృష్ణమూర్తి మీ కెలా తెలుసు?"... అని అడిగాడు.

"మొన్ననే మా ప్రెస్‌లో చేరాడండీ... ప్రూఫ్‌రీడర్‌గా పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు."

"అతను మా ఆఫీసులో పని చేస్తున్నాడు. ఒక గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగి అని తెలిసే ఇచ్చారా ఈ ఉద్యోగం?"

"తెలుసండి... అతనే చెప్పుకున్నాడు. ఏదో పాపం, కష్టాల్లో ఉన్నానని బ్రతిమాలుకున్నాడు. నెల కో ఏభై రూపాయ లిస్తున్నాం."

"అలాగా!" అన్నాడు.

కృష్ణమూర్తివైపు తిరిగి "ఏమోయ్, కృష్ణమూర్తీ! మేనేజ్‌మెంట్‌కి తెలియపరచకుండా పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నావన్న మాట!" అన్నాడు ఓ విషపునవ్వు విసిరి.

కృష్ణమూర్తి గతుక్కుమన్నాడు. ఏమీ మాట్లాడలేదు. ప్రొప్రయిటర్ "మీరు వచ్చిన పని సెలవిచ్చారు కాదు!" అన్నాడు భుజంగరావుతో.

"నే వచ్చిన పని అయిపోయిందండి. వస్తా..." అంటూ లేచి వెళ్లిపోయాడు భుజంగరావు.

మరునాడు పది గంటలకు ఆఫీసులో అడుగు పెడుతుండగా, భుజంగరావు ఆఫీసరుగారి గదినుండి బయటకు రావడం చూశాడు కృష్ణమూర్తి. ఏ క్షణాన్నైనా ఆఫీసరుగారు తనను పిలవవచ్చు ననుకున్నాడు. కొంచెం ధైర్యంగా ఉండాలనుకుని, గుండె నిబ్బరం చేసుకున్నాడు. కొంతసేపు పోయాక క్లాసు ఫోర్ ఉద్యోగి ఆఫీసరుగారు పిలుస్తున్నారంటూ కృష్ణమూర్తిని పిలిచాడు.

ఎర్రటి గుడ్లని కృష్ణమూర్తి వైపు సారిస్తూ భుజంగరావుకూడా అనుసరించాడు ఆఫీసరుగారి గదిలోకి.

"అడగండి, సార్. నే చెప్పింది నిజమో కాదో!"... అన్నాడు భుజంగరావు ఆఫీసర్ని ఉసికొల్పుతూ.

"ఏమోయ్, కృష్ణమూర్తీ! నువ్వు ఎప్పుడూ రూల్సుకి వ్యతిరేకంగానే ప్రవర్తిస్తున్నావు. నీ ప్రవర్తన బొత్తిగా బాగుండటం లేదు. నీ మీద సివియర్ ఆక్షన్ తీసుకోబోతున్నా!" అన్నారు.

"నే నేం తప్పు చేశాను, సార్?... చేసిన తప్పుకి శిక్ష ఎలాగూ పడిందిగా?" అన్నాడు కొంచెం చిరునవ్వుని పులుముకుని.

"ఇప్పుడు నువ్వు చేస్తున్న సాయంకాలపు ఉద్యోగం ఇక్కడి సర్వీసు నిబంధనలకి వ్యతిరేకమైనది. నువ్వు ఎపాయింట్‌మెంట్ ఆర్డరు మీద సంతకం పెట్టావు. అప్పుడు రూల్సేమీ చదువుకోలేదా?"

"సార్! రూల్సు మానవుడు చెడిపోకుండా ఉండటానికి సృష్టించబడ్డవి. ఆ రూల్సుతోనే మనిషిని చెడగొడదామనుకోడం ఏం న్యాయం చెప్పండి? నా కష్టాలు గట్టెక్కేవరకు టెంపరరీగా చూసుకున్నానుగానీ, ఇందులో ఒకరికి అన్యాయంగానీ, ద్రోహంగానీ చెయ్యలేదే! నా పరిస్థితుల్ని నా స్వయంశక్తిమీద చక్కదిద్దుకోడం అన్యాయమా! దీనివల్ల మన ఆఫీసుకికూడా నష్టమేమీ కలగదే! పైగా... నా లాగ మిగతా వాళ్ళుకూడా ఒళ్లు వంచి తీరికవేళల్లో చిన్నచిన్న పనులు చేసుకుంటుంటే, అటు దేశమూ బాగుపడుతుంది, ఇటు వ్యక్తి ఆర్థిక దుస్థితులూ తొలగిపోతాయి. దీనిని మీరు సమర్థించడం పోయి, నా పరిస్థితులు మెరుగుపడతాయన్న ఆశ చిగురించే లోగానే ఇలా

**ఆత్మశుద్ధితో బ్రతుకు తెరువు కోసం ఏ పని చేసినా అది ఉత్తమమైనదే. పని చేసినప్పుడే డబ్బు వస్తుంది. పని చేసినకొద్దీ ఫలం ఉంటుంది. అలాంటివాడు వచ్చిన డబ్బుతో తింటాడు. పనిచేసే వాడికి తినే హక్కు ఉండాలి.**

నీటికోసం

ఫొటో—సారథి (మద్రాసు-17)



లవతో పనిచేస్తున్నాడంటే, ఎంత అవమానం? రేపు ఆఫీసులో అందరి తోనూ చెప్పి, వీడి పరువుని తీసెయ్యాలి. అసలు పరువంటూ ఉండిఏడుస్తేనా... ఇప్పటికే అందరి చేతా 'ఛీ' అనిపించు కున్నాడు. వీణ్ణి డిస్మిస్ చేయడం చెయ్యాలి' అనుకుంటూ 'వెడెక్కిన రక్తంతో, బిగపట్టిన పళ్ళతో, క్రౌర్యం నిండిన కళ్ళతో విసవిసా నడవడం ప్రారంభించాడు.

మరునాడు ఆఫీసులో కృష్ణమూర్తి రాబోయే పరిణామాన్ని ఊహించాడు. పూర్వంలా దైన్యంగా, ముఖం కిందికి దించుకుని నడవటం లేదు.

ఉల్లాసంగా, చలాకీగా నవ్వుతూ నడుస్తున్నాడు.

ఆఫీసులో అతన్ని సహోద్యోగులు చుట్టుముట్టారు.

"నీకు తానుదాను బుద్ధులు ఇలా వక్రిస్తున్నాయేమిటి, కృష్ణమూర్తి!"

"మనం కొంత డిక్టేటర్, స్టేటస్‌ని మెయిన్‌టెయిన్ చెయ్యాలి. ఇదేం పనిరా, కిష్టిగా!"

"ఒరే. . . నన్నూ నీ రిక్షాలో ఎక్కించుకోవూ?"

"ఇక్కణ్ణించి మనం ఇంటికి వెళ్ళాలనే బెంగ లేదురా, అబ్బీ! మన కృష్ణమూర్తి రిక్షాని సరాసరి ఆఫీస్‌కే తెచ్చెయ్యమంటే సరి!!"

"రోజుకి ఏమాత్రం గిడుతుందిరా? వాయ్‌కేనా డబ్బులు వస్తాయా?"

కృష్ణమూర్తి అందరికీ చిరునవ్వే సమాధానం ఇచ్చాడు.

ఆఫీసులో తన పని తాను చేసుకుంటున్నాడు.

అతను ఊహించినట్టుగానే, ఆఫీసరు గారు పిలుస్తున్నారంటూ పిలుపు వచ్చింది. లోపలికి వెళ్ళాడు.

"ఇది నిజమేనా, కృష్ణమూర్తీ! చివరికి నువ్వు ఇంత నీచానికి దిగజారుతావా? నీకు మర్యాదా, గౌరవం ఏమీ ఉండక్కర్లా? ఇటువంటి అగౌరవపు పనులు చేస్తే నేను ఊరుకునేది లేదు" అన్నారు ఆఫీసరుగారు కోపంగా.

"నా వ్యక్తిగత విషయాలతో మీకు సంబంధం లేదు, సార్!" కృష్ణమూర్తి కటువుగా అన్నాడు.

ఆఫీసరుగారు తెల్లబోయారు. కోపం మరింత పెరిగింది.

"ఇది నీ వ్యక్తిగత విషయం కాదు, కృష్ణమూర్తీ! నువ్వు ఎక్కడ ఉన్నా, నీ నడవడికతో ఈ ఆఫీసుకి సంబంధం ఉంది. ఆఫీస్ బైటకూడా నీ ప్రవర్తన అగౌరవంగా ఉందని యాక్షన్ తీసుకునే హక్కు మాకుంది. ఇప్పుడు చెప్పు. . . నువ్వు సాయంకాలం పూట రిక్షా ఎందుకు తొక్కుతున్నావు?"

"అది నా హాబీ, సార్!"

ఆఫీసరుగారు కొంచెం తికమక పడ్డారు.

"అయితే ఆ హాబీ నీకు ఈ మధ్యనే వచ్చిందా?"

"లేదండి. . . చాలా చిన్నప్పటి నుండి ఉందండి. నా చిన్నతనంలో రిక్షాలాగటమూరు వక్రమాటలండి . . . వాణ్ణి. అదే అలవాటయిందండి."

ఆఫీసరుగారు ఈ పెంకిసమాధానంతో చిత్తైపోయారు. ఏమీ మాటాడలేని నిర్వీర్యస్థితిలో పడిపోయారు.

"నువ్వు కొంచెం మర్యాదగా సమాధానాలివ్వడం మంచిది" అన్నారు.

"ఇంతకంటే ఎలామర్యాదగానివ్వాలో నాకు తెలీదండీ. . ." అన్నాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి మొండిపెత్తే కాదని పసిగట్టేశారు.

ఆయన క్షణం సేపు ఆలోచనలో పడ్డారు. కొత్తగా, కొత్తగా పెళ్ళికూడా ఎదురుతిరుగుతుందన్న సామెత గుర్తుకు వచ్చింది. నిజానికి కృష్ణమూర్తి తన స్వంతగౌరవంతో ఎంత ఎదిగి పోయాడో! తను సానుభూతి చూపక పోగా, పైగా ఎంత ప్రాధేయపడు తున్నా కటువుగా ప్రవర్తించాడు. తోటివాడి కష్టాలని అర్థం చేసుకోలేని తన అహంకారానికి పశ్చాత్తాపపడ్డారు. కృష్ణమూర్తి రెచ్చిపోయి, తనమీద మరీ అగౌరవంగా, అసభ్యంగా మాట్లాడక పూర్వమే అతన్ని మంచి చేసుకుంటే తన గౌరవం నిలబడుతుందని ఆశించారు.

"కృష్ణమూర్తీ! నేను రూల్సు ప్రకారం పోవలసి వచ్చింది గాని, నీ కష్టాలని సానుభూతితో అర్థం చేసుకో లేదనుకున్నావా! ఏవో నాలుగు వందలు అప్పులున్నాయి గదా అని ఇంత మరీ అధ్వాన్నమైన స్థితికి దిగజారుతావా! ఓ రిక్షావాడు మా ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నాడంటే ఎంత అగౌరవంగా ఉంటుందో ఊహించు. . ." అన్నారు.

"మీ కైతే అగౌరవంగా ఉండ వచ్చునేమోగానీ, ఈ రిక్షా తొక్కడం నా గౌరవానికి భంగం వస్తుందని నే నెప్పుడూ అనుకోడం లేదండి. ఆత్మ శుద్ధితో, బ్రతుకుతెరువు కోసం ఏ పని చేసినా, అది ఉత్తమమైనదే అని నా అభిప్రాయం. ఆత్మశుద్ధి లేకుండా ఆఫీసులో పనులు మానేసి, వందలకి వందలు జీతమూ, ఓవరుటైములూ పుచ్చుకునే సోమరిపోతులకంటె రిక్షా వాడు చాలాదెబ్బ నయం. వాడు పనిచేసినప్పుడే డబ్బులు వస్తాయి. పని చేయకపోర్తే ఫలం ఉంటుంది. చేసేపని కాయకష్టంలో, అక్షయ్యబుద్ధితో, ఒకే ధ్యేయంతో చేస్తాడు. వచ్చిన డబ్బులతో తింటాడు. ఇన్నాళ్ళవరకూ నే గడిపిన జీవితానికి ఓ ముగింపు కలిగింది. పనిచేసేవాడికి లిపి హక్కు ఉండాలి. నేను నా ఆఫీసుని మానేసి, స్వంత వ్యవహారాలలో తిరిగాను కాబట్టి మీకు నాకు జీతం ఇవ్వలేదు. అది న్యాయం. దానికి నేను బాధపడను. కాని, నా కష్టాలు గట్టెక్కడం కోసం నేనీ పని చేసుకుంటున్నా. . . ఎవరో వచ్చి అదేదో పెద్ద నేరమైపోయినట్టు బాధపెట్టటం, అవమానకరంగా విమర్శించడం సంస్కారహీనులు చేసే పని. ఇప్పుడు నాకు చాలా సంతోషంగా ఉంది. తాము చేసే దాన్ని విస్మరించి, ఎదటి వాళ్ళు చేసేదాన్ని విమర్శిస్తూ, ఆత్మని చంపుకుని, ఎవడి పొట్ట కొడదామా అని ఆలోచిస్తూ బ్రతికే దరిద్రుడికంటే, నేను ఉత్తమమైన స్థితిలో ఉన్నాను. ఈ సంతృప్తి చాలు నాకు. . ." ఆవేశంగా అనేసి, జేబురుమాలుతో ముఖాన్ని తుడుచుకున్నాడు.

చాటునుండి వింటున్న భుజంగ రావు ముఖంలో నెత్తురుచుక్క లేదు! ఆఫీసరుగారి కళ్ళజోడులోంచి కళ్ళు ఆశ్చర్యంతో తొంగి చూశాయి. ఆయన మౌనంగా తన పనిలో లీనమైనట్టు తల వంచేసుకున్నారు.

ఆ రోజు సాయంత్రం కృష్ణమూర్తి ఆఫీసరుగారినీ, ఆయన సతీమణినీ హుషారుగా రిక్షామీద సినిమాహాలుకి తీసుకువెళ్ళి ఓ రూపాయి పుచ్చుకున్నాడు. రిక్షా ఓనరుకి ఇవ్వవలసిన అద్దె డబ్బులు పోను ఎంతమిగులుతుందో చిల్లర చూసుకుని, 'ఇంకో రెండు రూపాయలైనా సంపాదించాలి. . .' అనుకుంటూ మరో బేరం కుదుర్చు కున్నాడు. ★

---

## తప్పులు

గడ్డి మొలవని భూమిని చూడు; తప్పు పెరగని హృదయం అక్కడ కనిపిస్తుంది.

—డి. స్టాయిల్

## హేతువాదం

పంచేంద్రియాల్ని మీరెంతగా అదుపులో పెట్టుకుంటే వాటిని మీరంతగా శాసించవచ్చు. ఆకలి, హేతువు అనేవి రెండు బాల్చీలైతే, ఒకటి పైకి వెళ్ళినప్పుడు రెండోది క్రిందకు వస్తుంది. ఈ రెండింట్లోను హేతువునే పై బాల్చీగా ఎన్నుకుంటాను.

—కొలియర్

## కృషి

తేనెటీగ మాదిరి మన కృషినే మనం వినోదంగా భావించుకోవాలి.

—గోల్డ్‌స్మిత్

కృషి దేహాన్ని ఆరోగ్యంగా, మనస్సును నిర్మలంగా, హృదయాన్ని పవిత్రంగా, ధనాన్ని చేతుల నిండుగా మార్చగలుగుతుంది.

—సి. సిమ్మన్స్

## ఎవరు ?

జీవితంలో మిమ్మల్ని ఎక్కువగా బాధపెట్టేవారెవరో తెలుసుకోవడం చాలా కష్టం — సదుద్దేశ్యాలుగల స్నేహితులా, దుష్ట బుద్ధులుగల శత్రువులా?

—సెనెకా